## బైబిలు కాలాల్లో మతాలు, వేదాంతాలు

విభిన్న మత సాంప్రదాయాల నేపథ్యంలో ఇశ్రాయేలు మతం తొలి క్రైస్తవుల విశ్వాసం పుట్టి పెరిగాయి. ఐగుప్తులోనూ పాలస్తీనాలోనూ ఇశ్రాయేలు ప్రజలకు యితర మతాలకు చెందిన ప్రజల నమ్మకాలకు ఆచారాలకు గట్టి పోటీ యెదురైంది. మధ్యధరా ప్రాంతంలోని ప్రధానమతాల్లోనూ వేదాంతాల్లోనూ అతి త్వరలో క్రైస్తవం కూడ ఒకటయ్యింది.

ఇశ్రాయేలీయులు - కనానీయులు మతాలు

ఇశ్రాయేలీయులు దేవుడు అద్వితీయుడని నమ్ముతారు. దీన్నే 'ఏకేశ్వర వాదం' అంటారు. మధ్యధరా ప్రాంతంలో ప్రాచీన కాలంనాటి అనేక మతాల్లో బహుదేవతారాధన వాడుకలో వుండేది. యేసు జన్మించడానికి సుమారు వెయ్యి సంవత్సరాలకు మందు ఇశ్రాయేలీయులు కనానులో అడుగు పెట్టారు. అక్కడ వారికి వివిధ దేవుళ్ళను దేవతలను పూజించే ప్రజలు తారసపడ్డారు. వాగ్దానదేశానికి ఇశ్రాయేలీయులను నడిపించిన దేవుడైన యెహోవాకు మాత్రమే వీరు విధేయులై జీవించాలని మోషే ధర్మశాస్త్రం నిర్దేశిస్తుంది (నిర్గమ 20:1-5). అయితే, కనానులో స్థిరపడిన ఇశ్రాయేలీయులు యితర దేవుళ్ళను పూజించే శోధనకు గురయ్యారు.

ఇశ్రాయేలు ఇరుగుపొరుగు దేశాల దేవుళ్ళు: కనానీయులు సాధారణంగా దేవునికి 'ఏల్ అనే పదాన్ని వాడారు. అయితే, కనానీయులు 'ఏల్ అధిపతి అనీ, ఏల్ విశ్వాన్ని సృజించాడని, మానవకోటినంతా 'ఏల్ తన కృపావీక్షణాలతో కాపాడుతుంటాడని కనానీయులు నమ్మకం. ఇశ్రాయేలీయులు కనానులో అడుగుపెట్టక పూర్వమే. అక్కడ ఏల్‌ను పూజించడం వాడుకలో వుంది. అయితే, ఈ పేరును యూదు లేఖనాల్లో ఇశ్రాయేలీయులు ఆరాధించే దేవునికి వాడారు. పాతనిబంధన అంతటా పలుచోట్ల 'ఏల్ నామ ప్రస్తావన కన్పిస్తుంది.

యామ్ (సముద్రం),మోల్ (మృత్యువు) లెనీయాథన్ (జలరాక్షసి) 'ఏల్‌కు శత్రువులనే ప్రస్తావన కూడ కన్పిస్తుంది. కీర్తన 104:26: యెషయా 27:1 చూడండి.

ప్రాచీన పశ్చిమాసియాలో దేవునికి వాడిన మరో పేరుబయలు. ఈ పేరుకు యజమాని అనీ, భర్త అనీ, ప్రభువు అనీ అర్థం. భూసారానికి వర్షాలకు పంటలకు బయలే కారనమని నమ్మే కనానీయలు నీటి కొరకు బయలును పూజించేవారు. శీతకాలం లోనూ వసంతకాలపు తొలి రోజుల్లోనూ సిరియాలోకూ పాలస్తీనాలోనూ వచ్చే తుఫానులుకు కూడ బయలే కారణమని కనానీయులు నమ్మకం. కనానీయులకు ప్రకృతి శక్తుల్లో కూడ నమ్మకం మెండు గనుక వీరు చెట్లను నదులను వాగులను వంకలను గుహలను సైతం పూజించేవారు.

భూసారం పశుగణాభివృద్ధి సంతానాభివృద్ధి దేవతల అధీనంలో వుంటాయని ప్రాచీన కాల ంలో మరికొన్ని ప్రాంతాల్లోని ప్రజల నమ్మకం కూడ. దేవతలందరికీ అషేరా లేక అష్తారోకు మాతృమూర్తి అని కనానీయుల నమ్మకం. అష్తారోతు బయలు భార్య అని వీరు భావన. య యూదా రాజైన మనష్షే యెరూషలేంలోని యెహోవా దేవాలయంలో అషేరా ప్రతిమను నిలబె ట్టాడు. (2 రాజులు 21:4-7). ఉన్నతస్థలాల్లో చెట్లతోపుల్లో నిలబెట్టిన దేవతాస్తంభాలు (దార ు శిల్పాలు) అషేరాకు ప్రతిరూపాలు (1 రాజులు 14:23: 16:33).

దేవుని నామాలు

| | | |
|---|---|---|
| ఏల్ ఎల్యాన్ | యెరూషలేం | ఆది 14:18-20 |
| (సర్వోన్నతుడు) | | |
| ఏల్ ఓలామ్ | బెయేర్షెబా | ఆది 21:33 |
| (నిత్య దేవుడు) | | |
| ఏల్ బేరీత్ | షెకెము | న్యాయాధి 9:46 |
| (నిబంధన దేవుడు) | | |
| ఏల్ షద్దాయి | బేతేలు | ఆది 17:1: 35:9-11 |
| (సర్వశక్తిగల దేవుడు) | | నిర్గమ 6:3 |

అనాతు దేవత కూడ సంతాన దేవతేనని కనానీయుల నమ్మకం. తనకు ఎదురు తిరిగినవా రి పట్ల ఈ దేవత కక్షతో దారుణమైన కార్యాలను చేస్తుందని ప్రతీతి. ఇశ్రాయేలులో ఈ దేవ త పేరుమీద ఒక పట్టణం కూడ వుంది. అదే అనాతోతు (యెహోషువా 21:9-19: యిర్మియా 1:1:11:21). అంటే, అంతకు పూర్వం అనాతోతు పట్టణం అనాతు దేవత పూజకు ప్రసిద్ధి అని తెలుస్తుంది. చెర అనంతరం నెహెమ్యా కాలంలో (క్రీ.పూ445) యెరూషలేం పునర్నిర్మాణం ఇశ్రాయేలీయుల పునరుద్దరణ జరుగుతున్నప్పుడు కూడ ఈ పట్టణం పేరు అనాతోతుగానే కొనసాగింది. (నెహెమ్యా 7:26-38: 11:32).

యూదా భూభాగానికి మధ్యధరా సముద్రానికి మధ్య వున్న సన్నని పీలిక వంటి భూభాగం లో ఫిలిష్తీయులు నివసించారు.దాగోను ఫిలిష్తీయుల ముఖ్యదైవం (1సమూ 5:1-5). ఇశ్రాయే ఎలీయులు కనానులో స్థిరపడుతున్న కాలంలో వారి ముఖ్య శత్రువులైన మోయాబీయులు కెమోను అనే దైవాన్ని పూజించారు.

ఇశ్రాయేలీయలు యెహోవాను విడిచపెట్టి యితర దేవుళ్లను పూజించినప్పుడు ఆయన వారిని శిక్షించాడు. ఇశ్రాయేలు రాజైన అహాబు సీదోను రాజైన యెత్బయలు కుమార్తె యెజెబెలను వివాహం చేసుకున్నాడు.యెజెబెలు అనే పేరులో బయలు పర్యాయ పదమైన జెబూలు కన్పిస్తుంది. అహాబు తన ముఖ్యపట్టణమైన షోమ్రోనులో బయలకు గుడి కట్టించి మోషే ధర్మశాస్త్రానికి అవిధేయత చూపాడు (1 రాజులు 16:31,32) అహాబు భార్య యెజెబెలు కూడ అషేరా ప్రవక్తలను చేరదీసి ఆశ్రయం కల్పించింది (1 రాజులు 18:19). ఇశ్రాయేలీయుల్లో అనేకులు యెహోవాతోబాటు బయలును అషేరాను పూజించసాగారు. మోషే దర్మశాస్త్రంలోని ప్రధానమైన ఆజ్ఞకు యిది పూర్తిగా నిరుద్ధమైన కార్యం. ఇశ్రాయేలీయులు చేసిన ఈ పాపాలకు శిక్షగా దేవుడు వీరిని శత్రువుల చేతికి అప్పగించాడు. చెర కూడ వీరి పాపాలకు వచ్చిన శిక్షే (2 రాజులు 17).

పాలస్తీనా వెలుపల యితర ప్రాంతాల్లోని మతాలు : ప్రాచీన కాలంలో అనేక పట్టణాల్లో నగరాల్లో వివిధ ప్రాంతాలకు సంబంధించిన స్థానిక దేవుళ్లను దేవతలను ప్రజలు పూజించడం కద్దు. ప్రజలు వీరికి పూజాస్థలాలను నిర్మించి బలులు అర్పించడం పరిపాటి. యిలా చేస్తే వివిధ దేవుళ్లు దేవతలు పట్టణాన్ని కాపాడాతారని మంచి పంటల నిస్తారని ప్రజల నమ్మకం.ప్రాచీన కాలంలో బబులోనులో ప్రతి పట్టణంలోనూ యిలాంటి గుళ్లు గోపురాలు వుండేవి.

బబులోను జ్యోతిష్యానికి కూడ ప్రసిద్ధి. బబులోనులో ఆవిర్భవించిన జ్యోతిషం గ్రీకు రోమన్ కాలాల్లో కూడ బాగా ప్రాచుర్యంలో వుందనేది గమనార్హం. సూర్యుడు నక్షత్రాలు మానవ జీవితంలోని సంఘటనలను ప్రభావితం చేస్తాయని జ్యోతిష శాస్త్ర భావన. అయితే, ఈ భావన ఇశ్రయేలీయుల నమ్మకాలకు పూర్తిగా విరుద్ధమైనది. ఏకదేవుణ్ణి ఆరాధించే మతంలో సూర్యారాధనకు నక్షత్రపూజకు తావులేదు. సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు యివన్ని దేవునిసృష్టిలోని భాగం (ఆది 1:14-19; కీర్తన 8:3; 147:4). యివన్ని సృష్టాలేగనుక దేవుడు మాత్రమే ఆరాధ్యనీయుడు.

ఐగుప్తులో ఐసిస్ ఒసిరిస్ సెరాపిస్ అనే దైవాలు బాగా ప్రాచుర్యంలో వుండేవి. ఇశ్రాయేలుకు ఉత్తరంగా వున్న సిరియన్లు హదదు అనే దైవాన్ని పూజించేవారు. ఈ దైవం ఆకశంలో వుంటుందని సిరియన్ల నమ్మకం. ప్రారంభంల బబులోనులో జ్యోతిషం పట్ల వున్న నమ్మకాలు సిరియన్ల ద్వారా గ్రీకులు నివసించే ప్రాంతాలకు వ్యాపించాయి. బబులోనువారిని జయించి పాలస్తీనాను తమ సామ్రాజ్యంలో అంతర్భాగం చేసుకున్న పారసీకులకు మజ్దా (మంచితనానికి ప్రతినిధి) ఆరాధ్యదైవం. మజ్దాలో వీరికి గల ఈ నమ్మకాలే జొరాష్ట్రియన్ మతానికి పుం

ాది. జొరాస్టర్ బోధలు తర్వాతి కాలంలో గ్నాస్టిక్ సిద్ధాంతాలను కూడ ప్రభావితం చేశాయి. చిన్నసియాలో సైబెలె అనే దేవత కూడ ప్రాచుర్యంలో వున్న దేవతే. ఈ దేవత అందరికీ తల్లి అని నాటి భావన. సైబెలె దేవతనే గ్రీకులు రియా అని పిలిచారు. ఈ దేవత తాము పూజించే దేవుళ్లందరికి తల్లి అని నాటి గ్రీకుల నమ్మకం. ఈ దేవత అర్తెమిదేవిగా క్రొత్త నిబంధన కాలంలో ఎఫెసు పట్టణంలో పూజలందుకుంది (అ.కా. 19:21-41).